విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లు, విద్యుత్ భారాలకు

వ్యతిరేకంగా పోరాడతాం...

ప్రతిజ్ఞ చేసిన వామపక్షాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : 2000 సంవత్సరంలో బషీర్ భాగ్ లో చంద్రబాబు ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో అమరులైన రామకృష్ణ, బాలస్వామీ, విష్ణువర్ధన్ విద్యుత్ పోరాట అమరవీరుల వీరుల స్పూర్తితో ,స్మార్ట్ మీటర్లు కు వ్యతిరేకంగా,విద్యుత్ భారాలు, అధిక ధరలు భారాలకు వ్యతిరేకంగా వామపక్షాలు ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేస్తు న్నామని వామపక్ష పార్టీలు సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారా యణ, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ నాయకులు బెహరా శంకరరావు లు తెలిపారు.కలెక్టెట్ వద్ద జరిగిన ప్రతి జ్ఞా దినం సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ పోరాటంలో మరణించిన అమరవీరులు స్పూర్తితో విద్యుత్ ఛార్జీల వ్యతిరేకంగా పోరాటం కోసం ప్రతిజ్ఞ చేస్తు నున్నామని తెలిపారు. ఆ నాడు విద్యుత్ పోరాటం జరిగినప్పుడు అప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీలు పై బాదుడే బాదుడు అని చెప్పి ప్రచారం చేసిన కూటమి నాయకులు ఎన్నికల్లో లబ్ది పొందిన తర్వాత అవే విద్యుత్ భారాలు వేసి ప్రజలను మోసగించారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్లు పెట్టడం, ఛార్జీలు పెంచడం చేస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టడం, ట్రూ ఆఫ్ ఛార్జీలు పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు వేస్తున్నారన్నారు. నాడు చేసిన పోరాటం నేడు అటువంటి పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నేడు నెలకొందన్నారు. స్మార్ట్ మీటర్లు పెడితే బద్దలు కొత్తండని చెప్పిన మంత్రి లోకేష్ నేడు స్మార్ట్ మీటర్లు కోసం మాట్లాడక పోవడం పట్ల ప్రజలు పట్ల వారికున్న చిత్తశుద్ధి కి అద్దంపడుతుందన్నారు. మరో వైపు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగులు పెన్షన్లు తొలగించడం,రేషన్.కార్డులు కుదింపు వంటి చర్యలు చేపడుతున్నారన్నారు. ట్రూ ఆఫ్ ఛార్జీలు పేరుతో 50 వేల కోట్లు భారం వేశారన్నారు. ఉపాధి లేదు, నిత్యావసరం వసువులు ధరలు పెరుగుతున్నాయన్నారు. వాటిని నియంత్రించే పని చేయడం లేదన్నారు. నేడు విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా,ఉపాధి అవకాశాలు కోసం,అధిక ధరలుకు వ్యతి రేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ. చేపట్టనున్నామని తెలిపారు. రానున్న కాలంలో పెద్దఎత్తున ఉద్యమించనున్నామని తెలిపారు. అమరవీరులు స్పూర్తితో ప్రజలు మీద భారాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకర్రావు, టీవీ రమణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, బాయి రమణమ్మ, పురం అప్పారావు, జగన్,, వెంకటేష్, సిపిఐఎం. ఎల్ లైనరేషన్ నాయకులు మద్ది అప్పలరాజు, వరప్రసాద్ పాల్గొన్నారు.

సెప్టెంబరు నాటికి సంక్షేమ హాస్టళ్లకు మరుగుదొడ్లు

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలోని అన్ని రకాల సంక్షేమ వసతిగృహాలకు సెప్టెంబరు నాటికి మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్, సంక్షేమ శాఖల ఉన్నతాధికా రులతో తమ ఛాంబర్‌లో గురువారం సమావేశమై, హాస్టళ్లలోని మరుగుదొడ్ల సౌకర్యంపై సమీక్షించారు. అక్కడి వసతులను, ప్రతిపాదనలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా హాస్టళ్లకు మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 15 సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లలో మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉందన్నారు. వీటిలో 11 హాస్టళ్లు గ్రామీణ ప్రాంతంలో ఉన్నాయని, వీటిని ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా నిర్మిస్తామని,పట్టణ ప్రాంతంలో ఉన్న మిగిలిన నాలుగు హాస్టళ్లను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మించాలని ఆదేశించారు. బిసి సంక్షేమ శాఖ పరిధిలో 39 హాస్టళ్లలో మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉందన్నారు. వారం రోజుల్లో వీటి నిర్మాణాన్ని ప్రారంభించి, సెప్టెంబరు నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. వెంటనే కాంట్రాక్టర్లను గుర్తించి పనులను అప్పగించాలని సూచించారు. గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని 149 హాస్టళ్లలో ఎన్నిచోట్ల మరుగుదొడ్లు అవసరం ఉన్నాయో గుర్తించి, అక్కడి వెసులుబాటును బట్టి వెంటనే వాటికి ప్రతిపాదనలు

పంపించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారిణి అన్నపూర్ణ, బిసి సంక్షేమ శాఖాధికారిణి జ్యోతిశ్రీ, గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో ఉన్న గొయ్యిని పూడ్చండి

విశాలాంధ్ర-రామభద్రపురం : మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ కు సమీపంలో జాతీయ రహదారిపై పెద్ద గొయ్య ఏర్పడింది. ఈ రహదారి గుండ ముఖ్యమైన అధికారులు రామభద్రపురం ఆగస్టు 26 విశాలాంధ్ర మండల

కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ కు సమీపంలో జాతీయ రహదారిపై పెద్ద గొయ్య ఏర్పడింది. ఈ రహదారి గుండ ముఖ్యమైనఅధికారులు ప్రజాప్రతినిధులు ప్రయాణిస్తూ ఉంటారు. వాహనాలు రాకపోకలు సాగించేటప్పుడు గొయ్యిని తప్పిస్తున్నారు తప్ప దాని పూడ్చడానికి ఎవరు చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని పలువురు వాహన సాధకులు ఆరోపిస్తున్నారు. సుమారు అడుగులోతున గొయ్య ఏర్పడిందని ప్రస్తుతం వర్షాలు కురవడంతో గుంత నిండిపోయి దానిలో వాహన సాధకులు పడి మృతి చెందె ప్రమాదం ఉందని అంటున్నారు. తక్షణమే ఆ శాఖకు చెందిన సంబంధిత అధికారులు స్పందించి గొయ్యిని పోడ్చాలని స్థానికులు వాహన చోదకులు కోరుచున్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-రామభద్రపురం: మండలం లోని తారాపురం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని పంచాయతీ రెవెన్యూ కార్యదర్శి రాధా తెలిపారు. బుధవారం తారాపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి బయోమెట్రిక్

వేసి వారి యొక్క కార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. 600 కార్డుకు గాను 400 వందల కార్డ్స్ ఇవ్వడం జరిగిందని అన్నారు. మిగతా 200 కార్డులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి బి చిన్నారావు వీఆర్ఏ పవన్ కుమార్ పాల్గొన్నారు.

పెన్షన్లు తొలగించకుండా రీ వెరిఫికేషన్ చేసి ఆదుకోవాలి : దివ్యాంగులు

విశాలాంధ్ర-దత్తరాజేరు: మండలంలోని గడసాం గ్రామానికి చెందిన దివ్యాంగులకు అధికారులు రీ వెరిఫికేషన్ నోటీసులు ఇవ్వడంతో లబోదిబోమంటూ మండల కేంద్రానికి చేరుకుని గురువారం ఇంచార్జి ఎంపీడీవో శివాజీ ని కలిశారు.



తమను ఆదుకోవాలని ఎంపీడీవోకు గ్రీవెన్స్ ద్వారా తెలియజేశారు. విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు మజ్జి మహేష్ అక్కడికి చేరుకొని విషయాన్ని ఎంపీడీవో తో పాటు, మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి దీనిపై పూర్తిస్థాయిలో పరిశీలించి దివ్యాంగులకు న్యాయం చేయాలని ఎంపీడీవోకు సూచించారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-గుర్ల : మండలంలో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు 33/11కెవి గుర్ల సబ్ స్టేషన్ పరిధిలో వున్న 11కేవీ అచ్యుతాపురం ఫీడర్ పైగల తెట్టంగి , పోలాయవలస, తాత వారి కిట్టలి గ్రామాలకు క్రొత్తగా లైన్ వేయుట కొరకు ఆర్‌డిఎస్ఎస్ పని నిమిత్తం విద్యుత్కు అంతరాయం కలుగును. విజయనగరం టౌన్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. త్రినాధరావు తెలిపారు.

మారిక రోడ్డుపై జారిపడ్డ బండ రాళ్లు

విశాలాంధ్ర-వేపాడ : గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాను వర్షాలు పుణ్యమా అంటూ గిరిశిఖర గ్రామంగా పేరొందిన కరకవలస పంచాయతీ శివారు మారిక గ్రామ రహదారిపై బండరాళ్లు జారిపడ్డాయి. దీంతో రాకపోకలు సాగించే మారిక



గిరిజనులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.తుఫాన్ వర్షాలకు రోడ్లు పైకి రాళ్లు జారి పడటం అనవాయితీగా మారిందని రాళ్లు జారి పడటం వలన ఎప్పుడు ఏ ప్రమాదం ముంచికొస్తుందోనని మారిక గిరిజన గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.రహదారిపైకి రాళ్లు జారి పడకుండా రోడ్డు కాంట్రాక్టర్ అధికారులు చర్యలు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు. వర్షపు నీరుకి, రాళ్లు జారి పడకుండా ఏ విధమైన ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వలన ఎప్పటికప్పుడు రోడ్లు కోతకు గురి కావడమే కాకుండా భారీ బండరాళ్లు రోడ్డుపై జారిపడుతున్నాయని వారు వా పోతున్నారు.ఈ విధమైన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గిరిజనులు కోరుతున్నారు.

కమిషనర్ పల్లి నల్లనయ్యకు గిడుగు రామ్మూర్తి పంతులు పురస్కారం

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు శ్రీ గిడుగు రామ్మూర్తి పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.ఈ మేరకు రాష్ట్ర సాంస్కృతిక శాఖ ప్రకటించిన మీదట శుక్రవారం విశాఖపట్నం ఉడా చిల్డ్రన్స్ థియేటర్ లో ఉదయం 10 గంటలకు తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా నిర్వహించనున్న సభలో ఆయనకు గిడుగు రామ్మూర్తి పురస్కారాన్ని ప్రధానం చేయనున్నారు. తెలుగు భాషలో గేయ రచన లలో కమిషనర్ పల్లి నల్లనయ్య అందిస్తున్న సేవలకు గుర్తింపుగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఈమేరకు అవార్డును ప్రకటించింది. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి నేపథ్యంలో అవార్డును అందుకోనున్న కమిషనర్ పల్లి నల్లనయ్య కు పలువురు అభినందనలు తెలిపారు.

శివాలయ నిర్మాణానికి ధీర ఫౌండేషన్ 90 వేలు వితరణ

విశాలాంధ్ర-చీపురుపల్లి:మండలం లోని పుర్రెయ వలస గ్రామంలో శివాలయం నిర్మాణానికి గాను దీరా ఫౌండేషన్ అధినేత,వైకాపా యువ నేత డాక్టర్ బొత్స సందీప్ 90 వేలు ఆర్థిక సాయం చేశారు. 90 వేలు



చెక్కును ఆలయ నిర్మాణ కర్తలకు మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మీ అందించారు. ఆలయ నిర్మాణానికి 90 వేలు సాయము చేయడం పట్ల ఆ. గ్రామ ప్రజానీకం సందీప్, ఝాన్సీ లక్ష్మీలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్.కోట నియోజకవర్గాన్ని విజయనగరం జిల్లాలోనే ఉంచాలి : భీశెట్టి

ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చెయ్యాలి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : విజయనగరం జిల్లాలో అంతర్భాగంగా ఉంటూ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉండే శృంగవరపుకోట నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో పూర్తి స్థాయిలో చేర్చాలని విశాఖపట్నం ఎమ్.పి.శ్రీ భరత్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చెయ్యడాన్ని లోక్ సత్తాపార్టీ నుండి వ్యతిరేకిస్తున్నామని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు, గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తమ రాజకీయ అవసరాల కోసం విజయనగరం జిల్లాలో కీలకమైన ఎస్.కోట నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో కలపడాన్ని మెజార్టీ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని,ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా విశాఖ ఎంపీ శ్రీ భరత్ రాష్ట్ర ప్రభుత్వం కి లేఖ రాయడం,ప్రభుత్వం తమకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని చెప్పడం సరికాదని, ఎస్.కోట, ఉత్తరాపల్లి నియోజక వర్గాలనుండి మహా మహులు స్వర్గీయ ప్రకాశం పంతులు, వారాడ నారాయణ మూర్తి, కోళ్ల అప్పల నాయుడు, కె.వి.ఆర్.

ఎస్. పద్మనాభ రాజు లాంటి యోదను యోధులు రాజకీయాల్లో ఉండే వారని,ఎస్.కోట నియోజకవర్గ ప్రజల అవసరాలు తీర్చేందుకు జిల్లా కలెక్టర్ కార్యాల యం, ఆర్.డి.ఓ కార్యాలయం విజయనగరంలో చాలా దగ్గరగా ఉందని, అటువంటి సౌకర్యాలు వదులుకొని ప్రజలు విశాఖపట్నం వెళ్లలేని పరిస్థితి తీసుకు రావద్దని తెలుగుదేశం పార్టీ నేతలను భీశెట్టి కోరారు,జిల్లా మంత్రి కొండపల్లి దీనిపై స్పష్టమైన ప్రకటన చెయ్యాలని భీశెట్టి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రతినిధి అల్లంశెట్టి నాగభూషణం, నగర అధ్యక్షుడు తాత్రాజు రాజారావు,పౌర వేదిక ప్రతినిధులు తుమ్మగంటి రామ్మోహన్ రావు,ఇప్పలవలస గోపి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం...

జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత

విశాలాంధ్ర-విజయనగరం, కంటోన్మెంట్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఉత్తర్వులు మేరకు విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ.కృష్ణ ప్రసాద్ విజయనగరం బాబా మెట్ట లోగల కేంద్రీయ విద్యాలయం లో ఏర్పాటుచేసిన న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజయ్యేరు. బాల్య వివాహాలపై న్యాయ అవగాహన సదస్సును నిర్వహించి.ఈ సదస్సులో వారు మాట్లాడుతూ 18 సంవత్సరములోపు బాల బాలికలకు వివాహము చేయుట చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరములు వరకు జైలు శిక్ష, జరిమానా ఉంటాయని తెలియజేశారు.అనేక కారణాలవల్ల చిన్న వయసులోనే బాలికలకు వివాహాలు చేయటం సరైనది కాదని తెలియజేశారు. చిన్న వయసులోనే వివాహాలు చేయటం వల్ల అనేక అనేక అనారోగ్య సమస్యలు శారీరక సమస్యలు ఏర్పడతాయని తెలియజేశారు. బాల్య వివాహాల రద్దు చట్టం గురించి బాల బాలికలకు వారికి అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. ఒకవేళ ఎవరైనా ఎక్కడైనా ఎప్పుడైనా బాల్య వివాహము జరిగినట్లు లేదా చేస్తున్నట్లు మీకు తెలియ వస్తే మీరు వెంటనే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ 1098 కు లేదా జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి



తెలియజేయ వలసిందిగా కోరారు. దానివలన బాల్యవివాహాలను తొలి దశలోనే ఆపటం సాధ్యమవుతుందని తెలియజేశారు. బాల్య వివాహాల వ్యవస్థ ఎప్పుడో రద్దయిందని కానీ ఇప్పటికీ అనేకచోట్ల బాల్యవివాహాలు ఇంకా నమోదవుతున్నాయని అనేక స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన నివేదికల ఆధారంగా హైకోర్టు ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రతి గ్రామ గ్రామాలలో విద్యాసంస్థలలో బాల్యవివాహాల నిషేధం పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యవంతం కలిగించాలని అందు నిమిత్తం ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా మహిళలు బాలికలపై లైంగిక వేధింపులు నివారణ చట్టం గురించికూడాతెలియజేశారు. ఈ అవగాహన సదస్సు లో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ దిలీప్ మోదీ, బెజ్జిపురం యూత్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ఝాన్సీ లక్ష్మి అధిక సంఖ్యలో బాల,బాలికలు పాల్గొన్నారు.

మద్యం మత్తులో పోలీసులపై దాడి

ముగ్గురు యువకులపై కేసు నమోదు

విశాలాంధ్ర-వేపాడ : మద్యం మత్తులో వల్లంపూడి పోలీసులపై దాడి చేసిన ముగ్గురు యువకులపై కేసు నమోదు అరెస్టు చేసినట్లు శృంగవరపుకోట రూరల్ సి.ఐ ఎల్.అప్పల నాయుడు తెలిపారు.

ఇందుకు సంబంధించి వల్లంపూడి పోలీసులు రూరల్ సి.ఐ ఎల్.అప్పలనాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.బుధవారం సాయంత్రం 5:30 గంటల సమయంలో వినాయక చతుర్దశి పురస్కరించుకొని వినాయక విగ్రహాల నిమజ్జనం కొరకు చెరువుల్లో రూట్ల పరిశీలన కొరకు వేపాడ రెవిన్యూలోని అప్పన్న చెరువు గట్టుపై పరిశీలినకు వెళ్లిన వల్లంపూడి ఏ.ఎస్.ఐ బి.నాగేశ్వరరావు పోలీస్ కానిస్టేబుల్ అప్పలనాయుడులపై అదే అప్పన్న చెరువు గట్టుపై మద్యం సేవిస్తున్న వేపాడ శివారు బక్కు నాయుడుపేట గ్రామానికి చెందిన సీర అచ్చిబాబు,సీర అప్పారావు,కోన గణేష్ లు బహిరంగంగా మద్యం సేవించడంపై అడగ్గా మద్యం సేవిస్తే అడగడానికి మీరు ఎవరు అని దౌర్జన్య తిరగబడి దాడి చేశారని ఈ విషయమై ఏ.ఎస్. ఐ బి.నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుపై గురువారం దర్యాప్తు చేపట్టి ముగ్గురిపై కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి కొత్తవలస కోర్టుకు తరలించడం జరుగుతుందని రూరల్ సి.ఐ ఎల్. అప్పలనాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలను ఇబ్బందికి గురి చేసినట్లయితే సహించేది లేదని హెచ్చరించారు.ఈ దర్యాప్తులో వల్లంపూడి ఎస్సై ఎస్.సుదర్శన్ పోలీస్ సిబ్బంది, విఆర్ఓలు కె. కొండమ్మ,బాల భాస్కర రావులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోళ్ల సమక్షంలో బాధ్యతలు స్వీకరించిన పిఏసిఎస్ పాలకవర్గం

విశాలాంధ్ర-కొత్తవలస: కొత్తవలస మండలం కొత్తవలస ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమం గురువారం ఎమ్మెల్యే కోళ్ల లలిత

కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన కోళ్ల శ్రీను, డైరెక్టర్లుగా ఎన్నికైన గొంప పోతునాయుడు, బూసాల సూర్యనారాయణలను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా కొత్తవలస మండల కేంద్రంలో గల కో-ఆపరేటివ్ కార్యాలయంలో ప్రమాణస్వీకారోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా పనిచేసి సొసైటీని మరింత ఆర్థికంగా బలోపేతం చేయాలని, రైతుల శ్రేయస్సు కొరకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎరువులు, విత్తనాలను రైతులకి అందుబాటులో ఉండేవిధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్,రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, చింతలపాలెం సర్పంచ్ మాకేన సీతారాంపాత్రుడు(నవీన్), నాయకులు గొంప దుర్గాఉమేష్, ఎల్లపు సూరిబాబు, కనకాల శివ, బంగారు రమేష్, బొబ్బిలి అప్పారావు, కొరుపోలు అప్పారావు, లెంక శ్రీను, మహాదాసు వెంకన్న, నక్కరాజు చినరాము, అమరపల్లి శ్రీను, పంచదార్ల శ్రీను, గంగరాజు, జనసేన నాయకులు గొరపల్లి రవి కుమార్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణం లో కొత్త నిర్మాణాలను గుర్తించి అసైన్మెంట్ పన్నులు విధించండి

మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణ పరిధిలో గల అన్ని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు కొత్త భవనాలు నిర్మాణాలను గుర్తించి అసైన్మెంట్ పన్నులు విధించాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి అధ్యక్షతన పట్టణ పరిధిలో వార్డు ఎమినిటీ సెక్రటరీలు, వార్డ్ అడ్మిన్ సెక్రటరీలు మరియు వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ లతో రెవెన్యూ ఇంప్రూవ్మెంట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్డ్ అడ్మిన్ సెక్రెటరీలు వారి వార్డు పరిధిలో కొత్త నిర్మాణాలను గుర్తించి వాటికి అసెస్మెంట్లు వేయాలని, ఇదివరకే ఉన్న అసెస్మెంట్లకు అడిషనల్ ఆల్టరేషన్ చేసి పన్నులు విధించాలని ఆదేశించారు. వార్డ్ ఎమినిటీ సెక్రటరీలు కుళాయిలు వదిలినప్పుడు వార్డులలో పర్యటించి ఎక్కడైనా లీకులు ఉన్నాయా గుర్తించి వెంటనే అరికట్టకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నప్పుడు పర్యవేక్షించి ఎప్పటికప్పుడు నివేదికను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ద్వారా సమర్పించాలని ఆదేశించారు. వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు వార్డులలో పర్యటించి వార్డులో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించి వాటికి ప్లాన్లు ఉన్నవి లేనివి గుర్తించి, ప్లానుకు విరుద్ధంగా ఏమైనా నిర్మాణాలు జరుగుతున్నాయేమో గుర్తించి టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ వారి ద్వారా ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధిపతులు వారి క్రింది స్థాయి సెక్రటరీలు యొక్క విధులపై పూర్తిస్థాయి పర్యవేక్షణ కలిగి ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రైజ్ & షైన్ - ఏ జర్నీ టూవర్డ్స్ డ్రీమ్స్ సదస్సు

విశాలాంధ్ర- విజయ నగరం టౌన్: సత్య డిగ్రీ & పీజీ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థుల కోసం "రైజ్ & షైన్ - ఏ జర్నీ టూవర్డ్స్ డ్రీమ్స్" పేరుతో

ప్రత్యేకమైన సదస్సు ఏర్పాటు చేయబడింది. ఈ సదస్సుకు ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకులు సురేష్ బేతా ప్రధాన వక్తలుగా హాజరై, విద్యార్థులతో పరస్పర చర్చ జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కలలు కనాలి, ఆ కలల వైపు క్రమశిక్షణతో కృషి చేస్తూ ముందుకు సాగాలన్నారు. జీవితంలో విజయాన్ని సాధించడానికి సానుకూల దృక్పథం, కష్టపడి పని చేయడం, సమయపాలన ముఖ్యమైనవని విద్యార్థులకు ప్రేరణ నిచ్చారు. పెద్ద గోల్స్ను పెట్టుకొని వాటిని సాకారం చేసుకోవడానికి నిరంతర శ్రామికుని వలె పని చెయ్యాలన్నారు. ప్రతి ఒక్కరిలో ఆ శక్తి వున్నదని దానిని వినియోగించుకోవాలని మరియు ఎటువంటి చెడు ప్రవర్తనకు తావు లేకుండా పాజిటివ్ గా ఉండేలా చూసుకొని అనుకున్నది సాధించాలని విద్యార్థులను కోరారు.కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ, ఇటువంటి సెమినార్లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా భవిష్యత్తు దిశగా మద్దతు ఇస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

దళిత బాలికపై ఓ వ్యక్తి లైంగిక దాడి

-పోక్షో కేసు నమోదు -ఎస్సై నవీన్ పదాల్

విశాలాంధ్ర-లక్కవరపుకోట: పదహారేళ్ళ దళిత బాలికపై ఓ వ్యక్తి లైంగిక దాడి ఫోక్ షో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్ నవీన్ పడాల్ తెలిపారు. గురువారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లచ్చంపేట గ్రామానికి చెందిన 16 ఏళ్ల దళిత ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన బీసీ కొప్పల వెలమ సామాజిక వర్గానికి చెందిన యారపురెడ్డి మధు అనే వ్యక్తి రోజువారి గ్రామంలో గల శివాలయం వద్దకు సాయంత్రం సమయంలో కోలాటం బాలిక వెళుతూ ఉండేదని అదే క్రమంలో మధు బాలికను ప్రేమిస్తున్నానని నమ్మించి వశపరచుకున్నాడని బాలిక లచ్చంపేట గ్రామంలో అమ్మమ్మ వద్ద ఉంటుందని తండ్రి విడిచిపెట్టి వెళ్లిపోయాడని తల్లి వేరేచోట ఉంటుందని గ్రామ సమీపంలో ఉన్న మామిడి తోటలోకి తీసుకువెళ్లి లైంగిక దాడి చాలా సార్లు పాల్పడ్డాడని ఎప్పటిలాగే ప్రతి నేల బాలికకు నెలవారి ఋతుస్రావం జరగకపోవడం వలన విషయం తెలుసుకున్న మధు విశాఖపట్నంలో గల మారికవలస లో ఉంటున్న తన అన్న వద్దకు తీసుకువెళ్లి గాయత్రి ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించగా పరిస్థితి విషమించడంతో కేజీహెచ్ కు రిఫరల్ చేయగా అక్కడ వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి గర్భం దాల్చడం తో నిర్ధారణ జరిగిందని వైద్యాధికారులు సమాచారం పోలీస్ స్టేషన్కు తెలపగా ఎస్సై నవీన్ పడాల్ సిబ్బందిని విషయ సేకరణ కి పంపించి విషం సేకరించి ఎమ్మెల్సీ అవగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు

రోగులకు ఇబ్బంది పెడితే సహించేది లేదు

అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవు

ఎన్టీఆర్ వైద్య సేవ సమీక్షలో కలెక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఎన్.టి.ఆర్ వైద్య సేవ క్రింద. వైద్యం పొందుతున్న రోగులకు ఇబ్బంది కలిగించే పరిస్థితి వస్తే సంబంధిత ఆసుపత్రి పై చర్యలు తప్పవని జిల్లా

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. రోగి అడ్మిషన్ కాలం లో చెల్లించిన మొత్తాన్ని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యే రోజునే తిరిగి చెల్లించాలని సూచించారు. అదనంగా వసూలు చేసినట్లు రుజువైతే ఆసుపత్రుల గుర్తింపును రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాల తో ఎన్. టి.ఆర్ వైద్య సేవ సేవల పై సమీక్షించారు. సాంకేతిక పరమైన సమస్యలు ఉంటే ఆసుపత్రుల వారే బాధ్యత తీసుకోవాలని, రోగుల పై నెట్టకూడదని అన్నారు. ఏయే ఆసుపత్రుల పై ఫిర్యాదులు అందింది పరిశీలించారు. అత్యధికంగా తిరుమల మెడికోవర్ పై 28, మిమ్స్ పై 12, సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పై 9 ఫిర్యాదులు అందినందున ఈ ఆసుపత్రుల పై అందిన ఫిర్యాదుల ను కేసు వారీగా విచారణ చేసి నివేదిక ను అందించాలని డి.ఎం.హెచ్.ఓ కు ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ డా.జీవన రాణి, డి.సి.హెచ్.ఎస్ డా. పద్మ శ్రీ రాణి, ఎన్. టి.ఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ కర్త డా.సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర -గజపతినగరం: గజపతినగరం పట్టణంలోని విజిలెన్స్ దాడులు గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. శ్రీ సత్య సాయి ట్రేడర్స్, శివశక్తి, మన గ్రోమోర్, పిఎసిఎస్, గంగ చోళ్ళ పెంట ఆర్ బి

కే కేంద్రాలతో సహా పలు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ సింహాచలం, హెచ్ సి కామేశ్వరరావు, పీసీ సిహెచ్ తిరుపతిరావులు పరిశీలించి ఎరువులను ఎమ్మార్పీ ధరల విక్రయించాలని అధికారులను ఆదేశించారు. అలాగే గోడౌన్ లో స్టాకు, రిజిస్టర్ లో స్టాకు, బిల్ బుక్స్ లో ఎటువంటి వ్యత్యాసం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి హెల్పిండ్ హ్యాండ్స్ చేయూత

విశాలాంధ్ర-గుర్ల : కొండగుంపం గ్రామానికి చెందిన మజ్జి చరణ్కు . పాలవలస గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ వితరణ గురువారం కొండగుంప వెళ్లి చరణ్ కుటుంబానికి అందజేశారు.నెల్లిమర్ల సి.కే.ఎమ్ ఇంటర్ కాలేజీలో చదువుతున్న ఈ అబ్బాయికు తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నాడు. తల్లి తండ్రి లేని ఈ అబ్బాయికి కేవలం అమ్మమ్మ మాత్రమే తోడుంది. చరణ్ కు ఊపిరితిత్తులు వ్యాధి కి ట్రీట్మెంట్ కోసం చాలా ఖర్చవుతుంది. లేదుగా మానవత దృక్పథంతో పాలవలస గ్రామ యువత Helping Hands అనే గ్రూపు ద్వారా 5000 రూపాయలు అందజేశారు.

వీధి కుక్కలదాడిలో ఏడు గొర్రెలు మృతి

విశాలాంధ్ర -వంగర : మండలంలో తలగాం గ్రామంలో వీధి కుక్కల దాడిలో ఏడు గొర్రెల మృతి చెందినట్లు గొర్రెల (కాపరి) యజమాని తెలిపారు.ఘటన తలగాం లో జరిగింది. వివరాల్లోకి వెళితే

గ్రామానికి చెందిన పడాల రాము తన కళ్ళమ్లో గొర్రెలను ఉంచి తన ఇంటికి వెళ్లారు. ఇంతలో వీధి కుక్కలు మూకమ్మడి గా వచ్చి దాడి చేయడంతో ఏడు గొర్రెలు అక్కడ కక్కడే మృతి చెందడంతో గొర్రెల యజమాని పడాల రాము కన్నీటి పర్యంతమయ్యారు సుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వంఆదుకోవాలని కోరారు.

పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించిన ఘనత లోకేష్‌దే

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: నిరుద్యోగులకు న్యాయం చేసిన ఘనత లోకేష్ కే దక్కుతుందని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. గురువారం విజయనగరం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 16347 టీచర్ పోస్టులతో పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు విషయంలో మినహాయింపు ఇచ్చి వారికి అండగా నిలవడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాయకులు నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేయడం జరిగిందన్నారు. కూటమి నాయకులు నిరుద్యోగులకు ఇచ్చిన మాట డీఎస్సీ నిర్వహిస్తే వైసిపి నాయకులు డీఎస్సీ ఆపడానికి కేసులు వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని కొనియాడారు.

లెండి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్గత హ్యాకథాన్

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎల్ ఐ ఈ టి) యొక్క ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్, అమరావతి క్వాంటమ్ వ్యాలీ 2025 సమన్వయంతో అంతర్గత హ్యాకథాన్ నిర్వహించింది. ఈ హ్యాకథాన్ లో సంస్థలో చదువుతున్న విద్యార్థులు తమదియన్ శైలి లో టెక్నాలజీను ఉపయోగించి ఏ రకంగా అభివృద్ధి సాధించవొచ్చో వివరించ సాగారు. - మొత్తం 60 బ్యాచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి, ఇక్కడ విద్యార్థులు తమ ఉత్తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. అందు ఈ క్రిందనుదహరించిన ఆలోచనలు అందరినీ ఆకట్టుకున్నాయి. 1.డెలివరీ వాహనాల కోసం క్వాంటం మార్గ రూపకల్పన 2.భద్రత గల సమాచార ప్రసార క్వాంటం కంప్యూటింగ్ ఉద్యోగాలు 3.క్వాంటం కంప్యూటింగ్ సహాయంతో 4.భవిష్యత్ మార్కెట్ దిశలను వర్గీకరించడం ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అంజి రెడ్డి, డీన్ - ఐఐసి డాక్టర్ వసంత్ కె.వై., ఐఐసి సెల్ కోఆర్డినేటర్లు, ఫ్యాకల్టీ సభ్యులు మరియు విద్యార్థి కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

మంత్రి సంధ్యారాణి వెంటే మెంటాడ టిడిపి నాయకులు

విశాలాంధ్ర-మెంటాడ: మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజా సేవలో ఎల్లప్పుడూ గిరిజన శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వెంటే ఉంటామని టిడిపి మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అన్నారు. సాలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి పై పత్రికలలో వార్త ఛానల్‌లో వస్తున్న తప్పుడు కథనాలను ఖండిస్తూ మండల టిడిపి నేతలు, కార్యకర్తలు గురువారం టిడిపి మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ కొన్ని పత్రికలు కొన్ని చానల్లో నిరాధారమైన వార్తలు రాయడం మేము ఎప్పటికీ సహించబోమని తప్పుడు ప్రచారాలకు తావు ఇవ్వకూడదని అసత్య ఆరోపణలతో బంతి చేస్తున్న అభివృద్ధి పనులను ఎవరు ఆపలేరని మంత్రి సంధ్యారాణిపై వస్తున్న దుష్ప్రసరాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం, పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె ముసలి నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేపట్టి అమలుపరచారని అభివృద్ధి పనులు చూచి ఓర్వలేక కొంతమంది రాజకీయ నాయకులు వారికి అనుకూలంగా ఉన్న పత్రికలలో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యం.పి.టి.సి నాయుడు కొల్లు అప్పారావు, సర్పంచులు రమేష్ నాయుడు, తాడ్డి తిరుపతి గొర్లె సన్యాసి రావు, సిరిపురం గురునాయుడు, పల్లె సింహాద్రి, మణిపూరి రామచంద్రుడు, రెడ్డి గోవిందు, కుంచు వెంకటి, బిజెపి అధ్యక్షులు మణిపూరి అప్పలనాయుడు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జిఎంఆర్ఐటీలో అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్

విశాలాంధ్ర - రాజాం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు విద్యామండలి ఆద్వర్యంలో స్థానిక జిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్-2025 లో భాగంగా గురువారం కళాశాలలో క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్‌ను నిర్వహించారు. ఇందులో కళాశాలకు చెందిన 14 బృందాలు సుమారు 90 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హ్యాకథాన్ ప్రారంభ సమావేశానికి స్థానిక రెవిన్యూ కార్యాలయం నుంచి డిప్యూటి తహసీల్దారులు ప్రకాష్, శివ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ హ్యాకథాన్ లో ఉన్నత విద్యామండలి ఇచ్చిన వివిధ సమస్యలకు క్వాంటమ్ జాబ్స్ ట్రాకర్, క్వాంటమ్ మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీ ఫర్ ఫ్రాడ్ డిటెక్షన్,క్వాంటమ్ ఆప్టిమైజేషన్, క్వాంటమ్ డెమోనిస్ట్రేషన్ సిమ్యులేటర్, క్వాంటమ్ లాజిస్టిటిక్స్ క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీని ఉపయోగించి వివిధ బృందాలు పరిష్కారాన్ని పొందుపరుస్తున్నారు. ఫైనల్స్‌లో విజేతలకు ప్రభుత్వం తరుపున నగదు పురస్కారం తో పాటు క్వాంటమ్ కంప్యూటింగ్ కు చెందిన ఇంటర్న్షిప్ లకు అవకాశం ను కల్పిస్తుందని హ్యాకథాన్ సమన్వయ కర్త డా.అట్టాడ వెంకట రమణ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిఎంఆర్ విఎఫ్ విద్యా విభాగ సంచాలకులు డా. గిరీష్, కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి. ప్రసాద్ పాల్గొన్నారు.

నగరంలో ప్రత్యేక ఆకర్షణగా బాలాపూర్ గణనాథుడు

విశాలాంధ్ర,విజయనగరం కంటోన్మెంట్: కేవలం హైదరాబాద్ లో వినిపించే బాలాపూర్ వినాయకుడు ఈ సారి విజయనగరానికి విచ్చేశాడు . వైఎస్ఆర్ నగర్ లో యూత్ లీడర్ చెర్రీ అధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన బాలాపూర్ గణనాథుడు ఈ ప్రత్యేకత తీసుకువచ్చాడు. భక్తులను గణపయ్య దీవిస్తున్నట్లు కళ్ళు మూయడం తెరవడం, చెవులతో వినడం వంటివి విశేషం. విషయం తెలిసి పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు బాలాపూర్ గణనాథుడును దర్శించుకోవ డానికి బారులు తీరుతున్నారు. తీరుతున్నాడు. పెరగడంతో రద్దీ పెరగడంతో నిర్వాహకులు సైతల ఏర్పాటు చేశారు ఏర్పాటు చేశారు. సుమారు 6 లక్షల రూపాయలతో వేసిన బాలాపూర్ సెట్టు ఈ ఏడాది నగరంలోనే వినాయక చవితి ఉత్సవాల్లో ప్రత్యేకత తీసుకువచ్చిందని పలువురు చెప్పుకుంటున్నారని కమిటీ మెంబర్స్ కనకల సంతోష్, బొల్లు వినోద్, బుద్ధ రాజు. సత్యనారాయణ రాజు,వానపల్లి. గణేష్ బోని. రమేష్,భాషా, బాలాజీ తెలిపారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి: ఎస్పీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో రహదారి భద్రత, ప్రమాదాల నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలోని బ్లాక్ స్పాట్స్, హైవేలపై, ముఖ్య కూడళ్ళు వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టి హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తూ, హెల్మెట్స్ ధరించని వాహనదారులపై కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతకు జిల్లా వ్యాప్తంగా ఆగష్టు 18 నుండి 24 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, రహదారి భద్రతకు హెల్మెట్స్ ధరించని ద్విచక్ర వాహనదారులపై 452 కేసులు నమోదు చేసి, ఈ-చలానాగా రూ.4,75,725/-లను విధించామన్నారు. స్పెషల్ డ్రైవ్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలోని బ్లాక్ స్పాట్స్ వద్ద వాహన తనిఖీలు చేపట్టామన్నారు. ద్విచక్ర వాహనదారులకు రోడ్ సేఫ్టీ నిబంధనల గురించి, హెల్మెట్ ధరించకుండా వాహనం నడపడం వలన కలిగే అనర్థాలను సంబంధిత అధికార్లు వివరిస్తూ, కౌన్సిలింగ్ నిర్వహించారన్నారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించాలని, తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించాలన్నారు. వాహనదారుడుతోపాటు ద్విచక్ర వాహనంకు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ను విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యా రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీఎస్.రాఘవులు పర్యవేక్షించారన్నారు.

యువత కల నెరవేర్చిన కూటమి: బంగార్రాజు

విశాలాంధ్ర - భోగాపురం : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీను విజయవంతంగా నిర్వహించడం రాష్ట్ర విద్యారంగానికి చారిత్రాత్మక ఘట్టం" అని మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు పేర్కొన్నారు. గురువారం పోలిపల్లిలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో అయన మాట్లాడుతూ, ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులకు వయస్సు సడలింపులు ఇచ్చి అండగా ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తూ విద్యారంగాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది" అన్నారు. అలాగే, అన్ని అడ్డంకులను అధిగమించి డీఎస్సీ విజయవంతంగా పూర్తి చేసిన ఘనత నారా లోకేష్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గేదెల రాజారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పోతల రాజప్పన్న, పార్లమెంట్ రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ నీలాపు అప్పలరామి రెడ్డి, పార్లమెంట్ నాగవంశం సాధికార సమితి కన్వీనర్ ముని పైడియ్య, నెల్లిమర్ల తెలుగుయువత అధ్యక్షులు నల్లం శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కాళ్ళ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

విశాలాంధ్ర - తెర్లాం: మండలంలోని గురువారం ఆటో డ్రైవర్లు తెర్లాం పాత ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళలకు ప్రభుత్వం ఫ్రీ బస్సు పథకమును ప్రవేశపెట్టి నుండి తమ బతుకులు కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటో స్టాండ్‌లో పడిగాపులు కాసుకొని ఉన్నప్పటికీ కిరాయి లేక కుటుంబాలతో పస్తులు ఉంటున్నామని వాపోయారు. ఈ మేరకు డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణకు వినతి అందజేశారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని, ఆటో డ్రైవర్లకు సంక్షేమం బోర్డు అమలు చేయాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎస్.గోపాలం, ఆటో వర్కర్స్ యూనియన్ల ప్రెసిడెంట్లు చింత మహేష్, పిల్ల తిరుపతిరావు, నాగళ్ళ అప్పలనాయుడు, మర్రపు గణపతిరావు, చేపేనా శంకర్రావు పాల్గొన్నారు.

వేపాడ: ఆటో కార్మికుల పొట్ట కొట్టొద్దని, మమ్మలను ఆదుకోవాలని, నిరుద్యోగులుగా ఉన్న మేము స్వయం ఉపాధితో ఆటోలు నడుపుతూ జీవనోపాధి సాగిస్తున్న మాకు రక్షణ కల్పించాలని గురువారం మండలంలోని బొద్దాం నాలుగు రోడ్ల కూడలిలో ఆందోళన చేపట్టి ప్రజల నుంచి ప్రయాణికుల నుంచి బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా పూర్వ కార్యదర్శి ఆటో కార్మికులకు మద్దతుగా నిలిచి మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తర్వాత ఆటో కార్మికులు రోజురోజుకే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాన్ని పోషించుకోలేని ఆటో కార్మికులు ఆత్మహత్యలు కూడా పాల్పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రైతు సంఘం నాయకుడు చలుమూరు శ్యామ్, మిడతాన పరదేశి నాయుడు, పరవాడ త్రినాథ్ లతో పాటు ఆటో యూనియన్ నాయకులు రాచర్ల రామారావు,ఈర్ల ఈశ్వరరావు, మన్యాల బాలరాజు, నాని, రసూల్, పాత బోయిన శివ, వెంకట్రావు, అచ్యుతరావు, దారప్ప, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

సీతంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు మరియు డేటా సైన్స్ (కంప్యూటర్ సైన్స్) ఆధ్వర్యంలో ఏఐఎంఎల్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్) కంప్యూటర్ ల్యాబ్‌ను ఎంతో ఘనంగా కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ డాక్టర్ బొత్స ఝాన్సీ ప్రారంభించారు. ప్రారంభోపన్యాసంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ అనేది ఒక వివిధ రంగాలలో అనేక ప్రయోజనాలను అందిస్తున్నాయని, వీటిలో పునరావృత పనులను ఆటోమేట్ చేయడం, నిర్ణయం తీసుకోవడం, ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడం, మంచి కస్టమర్ అనుభవాలను ప్రారంభించడం వంటివి ఉన్నాయన్నారు. ఏఐఎంఎల్ కూడా ఖర్చు సామర్థ్యాన్ని పెంచుతాయి, నిజ-సమయ విశ్లేషణను సులభతరం చేస్తాయని, పెద్ద డేటాసెట్ల విశ్లేషణను అనుమతిస్తాయన్నారు. సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ మీలో ప్రతి ఒక్కరూ కొత్త టెక్నాలజీలను నేర్చుకోవాలనే మీ ఉత్సాహం టెక్ ప్రపంచంలో మీకు అనేక తలుపులు తెరుస్తుందనడంలో సందేహం లేదని అని విద్యార్థులను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రామ మూర్తి, కృత్రిమ మేధస్సు మరియు డేటా సైన్స్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. రాధ, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ ప్రసున్నా, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ వై.నరేంద్ర, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

200 యూనిట్ల విద్యుత్ ఉచితంపై నాయిబ్రాహ్మణుల హర్షం

విశాలాంధ్ర - కొత్తవలస : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణుల కొరకు వారి జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అందించనున్నారని...ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నాయి బ్రాహ్మణులు లబ్ది పొందనున్నారని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. గురువారం కొత్తవలస పట్టణ కేంద్రంలో శ్రీసిద్ధి వినాయక నాయి బ్రాహ్మణుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చిత్రపటానికి స్థానిక కూటమి పార్టీల నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందించనున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది నాయి బ్రాహ్మణులకు లబ్ది చేకూరనుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్,రాష్ట్ర దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ,పీఎసిఎస్ చైర్మన్ కోళ్ల శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, చింతలపాలెం సర్పంచ్ మాకేన సీతారాంపాత్రుడు(నవీన్), నాయకులు కనకాల శివ, బంగారు రమేష్,నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వద్దాది శంకర్రావు, ఉపాధ్యక్షులు ఆర్.వి.ఐ.జి.ప్రసాద్, కార్యదర్శి మల్లువలస సత్తిబాబు, కోశాధికారి పట్నాల కృష్ణ ప్రసాద్ సలహాదారులు ఆతవ వెంకటరమణ, గోలజాపు గౌరి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువుల సరఫరాపై గట్టి నిఘా

జిల్లా వ్యవసాయ అధికారి రామారావు

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్: రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల లభ్యత, నిల్వలు, పంపిణీపై తనిఖీలు నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వఉత్తరువుల మేరకు మండల స్థాయి ఎరువుల తనిఖీ బృందాలను ఏర్పాటు చెయ్యడం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి రామారావు తెలిపారు.మండల స్థాయి తనిఖీ బృందం లో తహసీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారి,సిఎస్ డిటి లు వుంటారని, ఈ బృందం గత ఐదు రోజులుగా ఎరువుల అవుట్‌లెట్లలో తనిఖీలు నిర్వహించి, ఎరువుల నియంత్రణ ఆదేశాల ఉల్లంఘనలు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 23.08.25 నుండి ఇప్పటివరకు 202 ఎరువుల విక్రయ కేంద్రాలు తనిఖీ చేయబడం జరిగిందని, ఈ తనిఖీలలో కొన్ని లోపాలు వెలుగుచూసిన దృష్ట్యా సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎక్కువ ఎమ్ ర్ పి వసూలు చేసిన సందర్భంలో షోకాజ్ నోటీసు జారీ చేయగా,ఒక లైసెన్స్ సస్పెండ్ చేయబడిందని, ఒక కేసు 6ఏ సెక్షన్ కింద నమోదు చేయడం జరిగిందని తెలిపారు.. హోర్డింగ్ (గ్రౌండ్ బాలెన్స్ బుక్ బాలెన్స్ తేడా) జరిగిన సందర్భాల్లో మూడు షోకాజ్ నోటీసులు జారీ చేయబడి, మూడు లైసెన్సులు సస్పెండ్ చేయబడగా, రెండు కేసులు 6ఏ సెక్షన్ కింద నమోదు చేయడం జరిగిందని, అలాగే ఉత్పత్తులను తప్పుగా ట్యాగింగ్ చేసి విక్రయించిన సందర్భంలో ఒక షోకాజ్ నోటీసు జారీ చేసి, ఒక లైసెన్స్ సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ. 23.43 లక్షల విలువగల 31.4 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్ చేయబడి ఉందని, రూ. 2.47 లక్షల విలువగల 4.35 మెట్రిక్ టన్నుల ఎరువులు డిటైన్ చేసి అలాగే రాజం మండలంలో ఒక పోలీసు కేసు కూడా పెట్టడం జరిగిందని అన్నారు. రైతులను మోసం చేసే ఎరువుల వ్యాపారులపై కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రైతులకు సరైన ధరకు నాణ్యమైన ఎరువులు అందేలా నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని జిల్లా వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు. జిల్లాకు సీల్, క్రిభకో కంపెనీల ద్వార 1650 మెట్రిక్ టన్నులు డి.ఏ.పి అందించుట జరిగినది అని వారు తెలియజేశారు.

శ్రీ సాహిత్య విద్యార్థి గణపతి మహోత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: మహారాజ ప్రభుత్వ సంస్కృత కళాశాలలో శ్రీ సాహిత్య విద్యార్థి గణపతి ద్విరాత్రమహోత్సవాలు సందర్భంగా రెండవరోజు గురువారం ఉదయం గణపతికి కళాశాల ప్రాచార్యులు డా.గంటా జనార్దన నాయుడు సతీసమేతంగా పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ప్రాచార్యులు జనార్ధన నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఉత్సవాలు వలన విద్యార్థులో భక్తి, ఐక్యతా భావాలు పెంపొందుతాయి అన్నారు. దశాబ్దాలుగా సంస్కృతి, సాంప్రదాయాల ను గౌరవిస్తూ కళాశాల లో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడవరోజు కార్యక్రమాల్లో భాగంగా గణపతి హోమం జరుగుతుందని తెలిపారు. భక్తులు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరారు.

నాణ్యమైన విద్యుత్తును అందివ్వడమే ప్రధాన ధ్యేయం

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గురువారం స్థానిక విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విద్యుత్ వినియోగదారులతో మేము కార్యక్రమానికి జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఎం.లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్తును అందించడమే మా లక్ష్యం అని ఆయన తెలిపారు. విధంగా స్థాయి ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని ఆయన తెలిపారు. రెండు నెలల్లో పెరుమాలిలో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అవుతుందని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. కుసుమూరు, నందబలగా గ్రామాలకు 300 వరకు విద్యుత్ మోటార్లు ఉన్నాయని అయినా ఈ రెండు గ్రామాలకు జేఎల్ఎం లేరని మాజీ సర్పంచ్ సూర్యనారాయణ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మండల కేంద్రంలో వీధి దీపాలు సమస్య పరిష్కారం అవ్వడం లేదని మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ ప్రస్తుత పిఎసిఎస్ అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వరరావు, ఎంపిటిసి ఆనంద్ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. మూడు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయభాను నాయుడు, ఏ ఈ శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు సూరి, తవిటినాయుడు, జేఎంలు, సిఫ్ట్ ఆపరేటర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

సింగరాయిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సింగరాయి గ్రామంలో రేషన్ సరుకులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న క్యూ ఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రాయవరపు రాజీవ్, పంచాయతీ కార్యదర్శి సత్యవతి,రేషన్ దుకాణం డీలర్ ఎన్.ఈశ్వరమ్మ సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి రూ. 51వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని జాకేరు గ్రామానికి చెందిన కింతాడ సత్యరావు అనే బాధితుడికి గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడు, గ్రామస్తులు కలిసి రూ.51వేల రూపాయలను ఆర్దిక సహాయంగా అందజేశారు. ఈనెల 8వ తేదీన కింతాడ సత్యారావుకి చెందిన రెండు పాడి గేదెలు దుర్మార్గుల అక్రోసానికి గురై మృతి చెందాయి. సుమారు లక్షకు పైగా ఆస్తి నష్టం వాటిల్లింది,దీంతో నిరుపేదైన సత్యారావు రోధన వర్ణాతీతమై ఓదార్చేందుకు గ్రామస్తులు వల్ల కాలేదు. నిరుపేదడైన చాకలి కులస్తుడు కింతాడ సత్యరావుని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడు పిలుపుమేరకు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల వారు విరాళంగా అందించి సత్యారావుని ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దాతలు పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

విశాలాంధ్ర - గజపతినగరం: బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని గజపతినగరం కోర్టు న్యాయమూర్తి విజయ రాజ్ కుమార్ అన్నారు. గురువారం గజపతినగరం కోర్టు ఆవరణలో ఆయన మాట్లాడుతూ వివాహ వయసు తప్పనిసరిగా పాటించాలన్నారు. బాల్యవాహాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టి లను దూషిస్తే కఠిన చర్యలు తప్పమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

చైతన్య భారతి, లయన్స్ క్లబ్ 2025 ఉత్తమ ఉపాధ్యాయులు వీరే.....

విశాలాంధ్ర-గజపతినగరం : 2025 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ మరియు చైతన్య భారతి ద్వారా ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు చైతన్య భారతి ప్రధాన కార్యదర్శి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు డాక్టర్ బొంతల కోటి శంకర్రావు ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. వివిధ రంగాలలో గత ఐదు సంవత్సరాల నుండి వారు చేస్తున్న సేవలను విద్యారంగంలో ఆలంబిస్తున్న నూతన ఆవిష్కరణలు సామాజిక సేవ, మానవ నైతిక విలువలు, వినూత్న కార్యక్రమాలకు గాను ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వచ్చేనెల ఐదున సాయంత్రం ఐదు గంటలకు ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రముఖ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా మెంటాడ మండలం ఎంఈఓ యు వి ఎస్ పి వర్మ, హెచ్ఎం బొత్స మహేశ్వరరావు, కే కృష్ణాపురం. జి గురు నాయుడు పిడి జడ్పీ హై స్కూల్ బోండాపల్లి, వీకే కొండమ్మ ఎంపీపీ ఎస్ గొట్లాం, లంక రామారావు ఎంపీపీ ఎస్ లోగిస, బి సాయి ప్రభ ఎంపీపీ ఎస్ కుంటినవలస, జి ఆదినారాయణ ఎం టి ఎస్, ఎంపీపీ ఎస్, లింగాల వలస, ఉరిటి కృష్ణ, జడ్.పి.హెచ్.ఎస్ జిన్నాం. వీరికి అవార్డులు ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు.

మామిడి పంటలపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర - మెరకముడిదాం: మండలంలో ఊటపల్లి పంచాయతీ మధుర గ్రామం కొమ్మాయనవలసలో గురువారం ఉద్యాన శాఖ అధికారి యం.అనూష అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిడి పంట యాజమాన్యంలో భాగంగా ఎరువులు సస్యరక్షణ చర్యలు రైతులు చేపట్టవలిసిన కార్యక్రమలు రైతులకి ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రాధారాణి తెలియజేశారు.. అనంతరం మామిడి సాగు మీద ప్రస్తుత ఆచరణలో ఉన్న పద్ధతులపై ముఖాముఖి చర్చ జరిపి రైతులు సందేహాలు నివృత్తి చేసారు. ఉద్యాన అధికారిణి యం. అనూష ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రాయితీలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన, వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కల్లేపల్లి దళితవాడకు శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి



విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన దళితవాడకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని సి. ఐ. టి. యు జిల్లా ఉపాధ్యక్షులు గాడి అప్పారావు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆ గ్రామ దళితులతో ధర్నా నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గాడి లక్ష్మి అనే ఒక మహిళ కాలం చెల్లితే అంత్యక్రియలు నిర్వహించడానికి దళితులు నాన్న అవస్థలు పడ్డారని వేరే గత్యంతరం లేక గ్రామ సమీపంలో ఉన్న ఒక చెరువులో అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ రెవెన్యూ అధికారులు కళ్ళు తెరిచి కల్లేపల్లి గ్రామ దళితులకు స్మశాన వాటిక స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి గ్రామ దళితులు, సిఐటియునాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముంపునకు గురైన వరి పంటను పరిశీలన

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన డెంకాడ మండలంలో మోదవలస మరియు సింగవరం గ్రామాల్లో ముంపుకు గురైన వరి పంటను సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ .నాగభూషణరావు మరియు మండల వ్యవసాయ అధికారిని టీ సంగీత కలిపి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోదవలసలో వరి పంట 15.25 ఎకరాలు మరియు సింగవరం గ్రామంలో 14.75 ఎకరాల్లో వరి పంట ముంపు కు గురైందని తెలిపారు. ఈ నివేదికను పై అధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి రామకోటి ,గ్రామ వ్యవసాయ సహాయకులు నికిత , జయలక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో కమిటీలు జాగ్రత్తలు పాటించాలి

సిఐ షణ్ముఖరావు

విశాలాంధ్ర-కొత్తవలస: వినాయక నిమజ్జనం సమయంలో వర్షాలు కారణంగా చెరువులన్నీ నిండు ఉన్నందున నిమజ్జనానికి వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కొత్తవలస సిఐ షణ్ముఖరావు సూచించారు. ఈతరాని వారు ఎవరు కూడా చెరువుల్లో దిగరాదని, దానికి పూర్తి బాధ్యత కమిటీ సభ్యులు వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఈత వచ్చిన వాళ్ళు మాత్రమే బొమ్మను పట్టుకొని చెరువులో దిగి నిమర్జనం జరిపించాలని, చెరువులు వద్ద స్థానిక పంచాయతీ సిబ్బంది సహకారంతో లైట్లు ఏర్పాటు చేసుకోవాలని, నిమర్జనం సమయంలో ఎటువంటి అల్లర్లు గాని గొడవలు గాని జరగకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలని ఆయన కోరారు.

సెప్టెంబర్ 1న జరిగే చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాజాం: రాజాం నియోజకవర్గ పరిధిలోని రాజాం సంతకవిటి, రేగిడి ఆమదాలవలస, వంగర, తెర్లాం తదితర మండలాలలో వివిధ పాఠశాలలు సచివాలయాలు కార్యాలయాల నందు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న లక్ష్యంతో సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో జరగబోయే చలో విజయవాడ మహాసభకు చెందిన గోడ పత్రికను విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి మొయ్యి శ్రీరాములు ఆధ్వర్యంలో సిపిఎస్ ఉద్యోగుల సమక్షంలో ఆవిష్కరించడమైనది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే పాత పెన్షన్ విధానం పైన ఒక రూట్ మ్యాప్ ను రూపొందిస్తామని చెప్పి ఇంతవరకు ఏ నిర్ణయం తీసుకోలేదు. కనుక సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్ర రాష్ట్రస్థాయిలో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు చలో విజయవాడ మహాసభకు పిలుపునివ్వడం జరిగింది. జిల్లాలోనూ రాష్ట్రంలోనూ ఉన్నటువంటి సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ కూడా భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నాము. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు ,చందు నాయుడు,రజాక్, శ్రీను తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు 8 కంప్యూటర్లు వితరణ

ఎంఈఓ పి.బాల భాస్కరరావు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని నీలకంఠ రాజపురం క్లస్టర్ పరిధిలోని నీలకంఠ రాజపురం జిల్లా పరిషత్ హై స్కూల్, బల్లంకి, వేపాడ, మండల పరిషత్తు ప్రైమరీ పాఠశాలలకు ఈస్టన్ ఇండియా పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్ సిఎస్ఆర్ వారి సౌజన్యంతో కంప్యూటర్లను అందచేయడం జరిగిందని ఎంఈఓ పి.బాల భాస్కరరావు అన్నారు.గురువారం ఈస్ట్ ఇండియా కంపెనీ పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్ సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆరు పాఠశాలలకు కంప్యూటర్లను అందించారన్నారు.ఇందులో భాగంగా వేపాడ మండలంలోని నీలకంఠ రాజపురం జడ్పీ హైస్కూల్, బల్లంకి, వల్లంపూడి మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలకు,లక్కవరపుకోట మండలం దత్తి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శృంగవరపుకోట మండలం టీ. బొడ్డవర మండల పరిషత్ ప్రాథమికోన్నతపాఠశాలకు,అలాగే విశాఖపట్నం జిల్లాలోని రెండు పాఠశాలలకు కంప్యూటర్లను అందజేయడం జరిగింది అన్నారు.వేపాడ మండలానికి సంబంధించి ఎస్.కే.ఆర్.పురం జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాసరావు కృషిచొరవతో 8 కంప్యూటర్లు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఇండియా కంపెనీ సంస్థ నుండి రంజిత్, మల్లికార్జునలు, ఉపాధ్యాయులు ఇందుకూరి అశోక్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దినం

విశాలాంధ్ర-రాజాం : సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రతిజ్ఞ దినం సీపీఐ రాజాం నియోజక సమితి ఆధ్వర్యంలో గురువారంరాజాం పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, రాజాం నియోజవర్గ కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంగా హైదరాబాదులో 2000 సంవత్సరంలో విద్యుత్ ధరలకు పెంపుదలకు నిరసనగా చేపట్టిన ర్యాలీలో ముగ్గురు అమరులయ్యారని వారికి గుర్తు చేశారు. ఆ ఉద్యమ స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని , ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్లను బిగించ మందం విడ్డూరంగా ఉందని అన్నారు. అమరవీరులకు స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లు ఉద్యమాన్నికి ప్రజలు మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి కనకరాజు దివాకర్, సీతారాం, కృష్ణ, అసిరి నాయుడు, సూర్యయనారాయణ తదితరులు పాల్గొన్నారు

లారీ ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం : లారీ ఢీకొని ఒక యువకుడు మృతి చెందాడని స్థానిక ఎస్సై వెలమల ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బొబ్బిలి మండలం పారాది గ్రామానికి చెందిన పువ్వల బాలాజీ21 ద్విచక్ర వాహనంపై పారది నుండి రామభద్రపురం వస్తుండగా స్మార్ట్ సిటీ వద్ద లారీ ఢీకొనడంతోబాలాజి అక్కడికక్కడే మృతి చెందాడు. చేతికి అంది వచ్చిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యవంతమయ్యారు. గ్రామస్తులు స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని శవపంచనామ జరిపి బంధువులకు అప్పగించామని అన్నారు. ప్రమాదానికి కారణమైన లారీని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

విజయనగరం రైల్వే స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి, స్టేషన్ పరిశీలించిన ఎంపీ కలిశెట్టి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు విజయనగరం రైల్వే స్టేషన్ ను సందర్శించి, టికెట్ కౌంటర్ ప్రదేశమును మరియు రైల్వే ఎంక్వయిరీ రూమ్ నకు సంబంధించిన సిబ్బందితో మాట్లాడి ప్రయాణికులకు వారు ఇచ్చే సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికుల విశ్రాంతి గదులను, మరియు మూత్ర విసర్జన గదుల, మరియు ఫ్లోర్ శానిటైజేషన్ను, వాటి మెయింటినెన్స్ తదితర పరిశుభ్రత అంశాలు గురించి సమీక్షించారు. రైల్వే స్టేషన్ అధికారులు, స్టేషన్ మేనేజర్,సిబ్బందితో కలిసి రైల్వే ప్లాట్ ఫామ్ పనులు పురోగతిని, స్టేషన్లో ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రయాణికులకు త్రాగునీరు, ఆహార పదార్థాల స్టాల్స్ ను సందర్శించి నాణ్యతను పరిశీలించారు. ప్రయాణికులకు నాణ్యమైన సేవలను ఇవ్వాలని, స్టేషన్ పరిశుభ్రతతో ఉంచాలని కోరారు. ముఖ్యంగా మరుగుదోడ్ల,త్రాగునీరు, ఆహార పదార్థాల విషయంలో పరిశుభ్రతను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్లో ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్టేషన్ డెవలప్మెంట్ కొరకు పలు అంశాలు పై పార్లమెంటులో చర్చించారని తెలియజేశారు. అంతటా స్టేషన్లో ప్రయాణికులు ఎంపీ గారి పరిశీలన తీరును చూసి హర్షాన్ని వ్యక్తం చేశారు.

పసుపం గ్రామంలో బెల్ట్ షాప్‌పై దాడి : మహిళ అరెస్ట్

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పసుపం గ్రామంలో అనధికార మద్యం విక్రయ కేంద్రం (బెల్ట్ షాప్)పై ఎక్సైజ్ విభాగం అధికారులు దాడి చేశారు. ఈ దాడిలో ఒక మహిళా ఆసామిని పట్టుకుని, ఆమె వద్ద నుంచి 180 మిల్లీలీటర్ల పరిమాణం గల 9 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి. రవికుమార్ తెలిపారు. ప్రజలు అనధికార మద్యం దుకాణాలు నిర్వహించరాదని, అలాంటి దుకాణాలను ప్రోత్సహించరాదని ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు. బెల్ట్ షాపుల గురించి సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారు.అనధికార మద్యం వినియోగం అనారోగ్యానికి దారితీసే అవకాశాలు అధికమని హెచ్చరిస్తూ, ప్రజలు కేవలం అధికారిక మద్యం దుకాణాల వద్దే మద్యం కొనుగోలు చేయాలని సూచించారు. దాడిలో సీఐ రవికుమార్, ఎస్సై చంద్రమోహన్, కానిస్టేబుళ్లు మహేష్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలి..

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ..

విశాలాంధ్ర-చీపురుపల్లి: అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారించారని చీపురుపల్లి సర్కిల్ పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. గురువారం నాడు చీపురుపల్లి సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ముఖ్య కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి అని ఆదేశించారు.అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెట్టాలని, వాటినూ ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.ఈ సందర్భంగా స్టేషను ప్రాంగణంను పరిశీలించి, పోలీసు స్టేషను రికార్డులు, సిడి ఫైల్సును తనిఖీ చేసి, స్టేషను ప్రాంగణంలో పార్కింగు చేసి ఉన్న వాహనాలు గురించి ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన సంబంధిత వ్యక్తులకు అప్పగించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.అదే విధముగా నేరాల నియంత్రణ, కేసుల మిస్టరీ ఛేదనలో సిసి కెమెరాలు చాలా ముఖ్య భూమికను పోషిస్తున్నాయన్నారు. నేర నియంత్రణలో భాగంగా పోలీసు స్టేషను పరిధిలో సాధ్యమైనన్ని ఎక్కువ సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సందర్శనలు తరుచూ చేయాలని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గుర్తించి, వాటిని నియంత్రించాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశించారు . అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడా జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని, పేకాటలు, కోడి పందాలను నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపైన, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపైన కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. స్టేషన్ ప్రాంగణంలో పార్కింగు చేసివున్న వాహనాలను పరిశీలించి, వాటిని ఏ కేసులో సీజ్ చేసారన్న విషయాలను అడిగి తెలుసుకొని, చట్ట ప్రకారం చర్యలు చేపట్టి, వాటిని రిలీజ్ చేయాలని ఎస్ఐని ఆదేశించారు. రిసెప్షను రిజిస్టరును పరిశీలించి, ఫిర్యాదులను ఏవిధంగా రిజిస్టరులో నమోదు చేస్తున్నది, డిస్పోజ్ చేస్తున్నది పరిశీలించారు. జనరల్ డైరీ, సెంట్రీ బుక్కు, బీటు బుక్కులు, డ్యూటీ రోస్టరు, విలేజ్ రోస్టరు, కేడి చెక్ రిజిస్టరు, క్రైం అబ్స్ట్రాక్ట్, క్రైం చార్టు, సిడి ఫైల్ను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తనిఖీ చేసారు. దర్యాప్తులో ఉన్న కేసుల సిడి ఫైల్ను పరిశీలించి, దర్యాప్తు జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు స్టేషనులో పని చేస్తున్న పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ మమేకమై, స్టేషనులో ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నది, వారు ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోలీసు సిబ్బంది దత్తత గ్రామాలు తరుచూ సందర్శించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశిం చారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, ఎస్పీ సిఐ ఎ.వి.లీలారావు, చీపురుపల్లి సీఐ జి.శంకరరావు, చీపురుపల్లి ఎస్ఐ ఎల్.దామోదరరావు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ..

రైతులందరికీ అందుబాటులో యూరియా ఉంచాలి..

యువ నాయకులు వంశీకృష్ణ..

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో రైతులు అందరికీ అవసరమైన యూనియన్ అందుబాటులో ఉంచాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ అధికారులను కోరారు. గురువారం నాడు చీపురుపల్లి వ్యవసాయ శాఖ సభ్యులు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ యూరియా లేకుండా వ్యవసాయ సీజన్లో రైతులంతా ఇబ్బందులు గురవుతున్నారని కొరతను నివారించాలని ఆయన కోరారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క రైతుకు యూరియాను అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఈ సందర్భంగా ఆయన రైతులకు వివరించారు.చీపురుపల్లి మండల పరిధిలోని ఏ ఒక్క రైతులకు సక్రమంగా యూరియా అందడం లేదని, రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని, బహిరంగ మార్కెట్లో యూరియా కొనాలంటే ఫాస్ఫేట్ కొంటె గాని యూరియా ఇవ్వట్లేదని ఈ సందర్భంగా ఆయన అధికారులకు ఫిర్యాదు చేశారు. రైతు సేవ కేంద్రంలో కూడా యూరియా వచ్చిన వెంటనే అధికార పార్టీ వాళ్లకు నచ్చినట్టు పంపిణీ చేస్తూ అర్హులైన రైతులకు ఎగనామం పెడుతున్నారని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏడి ఎన్ కోటేశ్వరరావు, ఏవో ఎస్ఎస్ సూర్య కుమారిని, వి ఏ ఏ. డి ప్రసన్న చీపురుపల్లి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు పర్యటన

విశాలాంధ్ర-విజయనగరం: క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం పలు ప్రాంతాల్లో సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు పర్యటించారు. ముఖ్యంగా పారిశుధ్యం ఏ విధంగా నిర్వహిస్తున్నారు అన్న విషయాన్ని గమనించారు. కొన్ని కొన్ని దుకాణాలలో ప్లాస్టిక్ విక్రయాలు గాని వినియోగం గానీ చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అలాగే పర్యటించిన ప్రాంతాలలో దుకాణాలకు ట్రేడ్ లైసెన్సులు పొందారా లేదా అన్న విషయాన్ని దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. లేని పక్షంలో తక్షణమే ట్రేడ్ లైసెన్సులు పొందాలని సూచించారు. అనంతరం దాసన్నపేటలోని ట్రాన్సిట్ స్టేషన్ ను పరిశీలించారు. సకాలంలో చెత్త తరలించే వాహనాలు వస్తున్నాయా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అన్న క్యాంటీన్ కు చేరుకుని అక్కడ ప్రజలకు అందుతున్న ఆహారాన్ని, పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు.

శివారు ప్రాంతాలలో సైతం ప్రజావసరాలను మెరుగుపరిచి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

విశాలాంధ్ర-విజయనగరం: శివారు ప్రాంతాలలో సైతం ప్రజావసరాలను మెరుగుపరిచి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు అన్నారు. గురువారం వార్డు పర్యటనలో భాగంగా కేఎల్ పురం ప్రాంతంలో ఆయన పర్యటించారు. కార్పొరేటర్ తాళ్లపూడి సంతోషి కుమారి, ఇతర సిబ్బందితో డివిజన్ అంతా కలియతిరిగారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ముఖ్యంగా కాలువలు, తాగునీటి సౌకర్యం ఇబ్బందిగా ఉందని స్థానికులు సహాయ కమిషన్ దృష్టికి తీసుకుని వచ్చారు. అలాగే డివిజన్లో ఇప్పటికీ పన్ను పరిధిలోకి రాని ఆస్తి వివరాలను ఆరా తీశారు. తక్షణమే పన్ను విధింపు ప్రక్రియకు నివేదిక తయారు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీరు నిలువ ఉండడాన్ని గమనించి తక్షణమే నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేయాలని ఆదేశించారు. అనంతరం సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రతివారం వార్డు పర్యటన చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా కేఎల్ పురంలో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నామన్నారు. డివిజన్ అభివృద్ధి కోసం మంజూరు చేసిన 20 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. వీధి దీపాల మరమ్మత్తు పనులను తక్షణమే చేపట్టే విధంగా కృషి చేస్తామన్నారు. ఆస్తి పన్నులు, నీటి పన్నులను సకాలంలో చెల్లించి డివిజన్ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ప్రజలను కోరారు. కార్పొరేటర్ తాళ్లపూడి సంతోషి కుమారి మాట్లాడుతూ తమ డివిజన్లో అభివృద్ధి పనులు అనేకం చేపట్టామని అయిన కొన్ని ప్రాంతాలలో ఇంకా తాగునీరు, కాలువలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందని చెప్పారు. అధికారులు తక్షణమే స్పందించి ఆయా ఏర్పాట్లను చేస్తారని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

మద్యం షాపులను ఆకస్మికంగా తనికీచేసిన అసిస్టెంట్ కమిషనర్

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న మద్యం షాపులను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ విజయ నగరం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ పి. రామచంద్రరావు గురువారం ఆకస్మికంగా తనికీచేశారు. షాపుల నిర్వహణ, వినియోగ దారులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిభంధనలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. స్టాకు వివరాలను పరిశీలించారు. కొత్తవలస పరిధిలో గల వివిధ మద్యం షాపులను ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా తనిఖీ చేశారు. అనంతరం కొత్తవలస ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ లో రికార్డ్స్ ను పరిశీలించి, అలాగే స్టేషన్ పరిధి లో ఉన్న నాటుసారాయి, బెల్ట్ షాప్ ల నేరాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట కొత్తవలస స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.ఎస్.రాజశేఖర్ నాయుడు, ఎస్సైలు రాజు, రమ్యశ్రీ, సిబ్బంది ఉన్నారు.

ఇకపై ప్రతీ మండలంలో జనరిక్ స్టోర్స్

తాజాగా నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం

బిసి కార్పోరేషన్‌ల ద్వారా లబ్ధిదారులకు ప్రోత్సాహం

విశాలాంధ్ర-విజయనగరం: ఇకపై ప్రతీ మండలంలో జనరిక్ దుఖాణాలు కనిపించనున్నాయి. జనరిక్ మెడికల్ దుఖాణాలు అనగానే అందరికీ అతి చౌకగా మందులు లభించే దుఖాణం అనేది అందరికీ తెలిసిందే. ఇప్పటి వరకు అక్కడక్కడ ఉండే ఈదుఖాణాలను ఇకపై ప్రతీ మండలంలో అధికంగా ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పేదలకు ఆరోగ్య ఖర్చులను తగ్గించే ఆలోచనతో ఈమందుల దుఖాణాలను ప్రోత్సాహించాలని నిర్ణయించింది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులతో సమీక్షా సమావేశంలో ఇందుకు సంభందించిన ఆదేశాలను జారీ చేశారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జనరిక్ దుఖాణాలకు ప్రాదాన్యత ఇచ్చారు. కానీ గత వైసీపీ పాలనలో జనరిక్ దుఖాణాలను పెద్దగా పట్టించుకోలేదు. దీంతో జనరిక్ దుఖాణాలను నడిపేవారు సైతం ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో తమ దుఖాణాలను దాదాపు మూసివేయడం లేదా సాదారణ ఇంగ్లీష్ మెడికల్ దుఖాణాలుగా మార్చుకున్నారు.

బిసి కార్పోరేషన్‌ద్వారా లబ్ధిదారులకు ప్రోత్సాహం

మండలాలలో బిసి యువతకు ఉపాధి కల్పించేనిమిత్తం ఇప్పటికే కూటమి ప్రభుత్వం బిసి కార్పోరేషన్‌ల ద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇచ్చేందుకు ధరఖాస్తులను స్వీకరించింది. వీటిలో పెద్ద ఎత్తున ధరఖాస్తులు రాగా వాటిలో జనరిక్ దుఖాణాలను యువత ధరఖాస్తులు ఎక్కువగానే చేశారు. దీంతో ప్రభుత్వం ఈధరఖాస్తు దారులను పరిగణనలోకి తీసుకుని వారికి ప్రోత్సహించేలా చర్యలు చేపట్టనుంది. ప్రభుత్వం నిర్ణయంతో జనరిక్ దుఖాణాలకు ధరఖాస్తు చేసిన వారికి ఊపిరి వచ్చినట్లు అయింది. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం వారిలో ఉత్సాహాన్ని నింపుతుంది. అలాగే పల్లె ప్రాంతాలలో జనరిక్ దుఖాణాలు వెలియడంతో ప్రజలకు ఆర్థికంగా ఇబ్బంది తగ్గనుంది. ఇప్పటికే బిపి, సుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాదులకు రోజువారీ మందులను వినియోగిస్తున్న రోగులకు జనరిక్ దుఖాణాలు వరంగా మారనున్నాయి.

గరివిడి పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా సందర్శించిన జి ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-గరివిడి : గరివిడి పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ అకస్మికంగా సందర్శించి స్టేషన్ ప్రాంగణం పరిశీలించి పోలీస్ స్టేషన్ రికార్డులను, సిడి ఫైల్స్ ను తనిఖీ చేసి స్టేషన్ ప్రాంగణం లో పార్కింగ్ చేసి ఉన్న వాహనాల గురించి ఎస్ఐ లోకేశ్వరరావు ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. బ్లాక్ స్పాట్ వద్ద రహదారి ప్రమాదాల నియంత్రణకు స్టాంపర్లు ,లైటింగ్ ,రేడియం, స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని ఎస్సైకి ఆదేశించారు. గ్రామ సందర్శన తరచూ చేయాలని గ్రామాల్లో అవగాహన కార్యక్రమా లు చేపట్టాలని శాంతిభద్రతకు విగోతం కలిగించే అంశాలను గుర్తించి వాటిని నియంత్రించాలన్నారు. కోడిపందాలను నిర్వహించే వారిపై ఉక్కు పాదం మోపాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గరివిడి పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను పరిశీలించి వాటిని ఏ కేసులో సీట సీజ్ చేశారు అని విషయాలు అడిగి తెలుసుకున్నారు. చట్ట ప్రకారం చర్యలు చేపట్టి వాటిని రిలీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ,ఎన్ .రాఘువులు,సీఐ జి.శంకర్రావు, గరివిడి ఎస్సై బి.లోకేశ్వరరావు ,చీపురుపల్లి ఎస్సై దామోదర్ రావు,మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం యాతవీది కి చెందిన గొంప దాడి బాబు, (20), కొబ్బరి బొండాలు అమ్ముకొని జీవిస్తున్నట్లు, ఇంటికి వచ్చి మధ్యాహ్నము సుమారు 02.30 గంటల సమయములో టేబుల్ ఫ్యాన్ వేసుకొని పడుకొని ఉండగా మధ్యాన్నం 03.30 గంటల సమయము లో కరెంటు వైర్ కాలిన వాసన రావడం తో పిర్యాది రాధ నిద్ర నుండి లేచి చూడగా కరెంటు షాక్ తగిలి తన భర్త ఊపిరి ఆడకుండా ఉండగా, పిర్యాది తన అత్త ని కేకలు వేసి పిలవగా తన భర్త ని ఆటో లో పిర్యాది రాధ, పిర్యాది అత్త లక్ష్మి కలసి బొబ్బిలి గవర్నమెంట్ హాస్పిటల్ కు ఆటో లో తీసుకోని వెళ్లగా డాక్టర్ చూసి చనిపోయినట్లు నిర్ధారించి నారని రిపోర్ట్ అంశములు తో బొబ్బిలి పోలీస్ స్టేషన్ కి వచ్చి రిపోర్ట్ చేయగా బొబ్బిలి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, కె. సతీష్ కుమార్ ఆదేశాల పై బొబ్బిలి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. రమేష్ సదరు రిపోర్ట్ పై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ప్రమాదానికి గల కారణాల పైన పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగంలో సరికొత్త చరిత్ర



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించబడింది. రాష్ట్రంలోనే మొట్టమొదటి టెలిసర్జరీని ప్రముఖ వైద్యుడు డాక్టర్ తిరుమల ప్రసాద్ విజయవంతంగా నిర్వహించారు. గుర్గావ్ (ఢిల్లీ)లోని ఎస్ ఎస్ ఐ ప్రధాన కార్యాలయం నుండి విజయనగరంలోని తిరుమల మెడికోవర్ హాస్పిటల్ లో ఈ శస్త్రచికిత్స జరిగింది. సుమారు 2,000 కిలోమీటర్ల దూరంలో నిర్వహించబడిన ఈ టెలిసర్జరీ టైర్-3 నగరంలో జరిగిన తొలి శస్త్రచికిత్సగా గుర్తింపు పొందింది. డాక్టర్ తిరుమల ప్రసాద్, ఇప్పటివరకు 50 రోబోటిక్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసిన నిష్ణాతు డుగ గుర్తింపు పొందారు. ఈ చారిత్రాత్మక ఘనతకు తిరుమల మెడికోవర్ హాస్పిటల్ , ఎస్ఎస్ఐ బృందానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విజయం వైద్య సాంకేతికతలో ఆంధ్రప్రదేశ్ ఒక అడుగు ముందుకు వేసిందని నిరూపిస్తోంది.